

# నాన్నగారూ!

దుత్తా దుర్గాప్రసాద్

*మగవాని మన స్తత్వం అస్థిర మైనది. అతనిమీద పరిస్థితుల ప్రభావం అధికం. ఆ పరిస్థితులను అదుపులో పెట్టుకొనడం నేర్చుకొన్న స్త్రీకి అపజయం ఉండ దేమో! అంతే కాని తన మాట భర్త జవదాటడు కదా అని సర్కసు జంతువులా ఆడించడం ప్రమాదం కాదా?*

---

"చిట్టితల్లి వనజమ్మకి—

తాతయ్య ఆశీర్వాదాలు.

కాపురానికి వెళ్ళాక ఈ ముసలి తాతయ్యని మరిచిపోతావేమో ననుకొన్నాను. వెళ్ళిననాటినుంచి వారం వారం ఉత్తరం వ్రాస్తూ ఉన్నందుకు సంతోషం. శ్రమ అనుకోకపోతే రెండురోజుల కొక ఉత్తరమైనా రాస్తూ ఉండు తల్లీ. నాకీ వయస్సులో ఇంకో వ్యాపకం కూడా లేదు. నీ ఉత్తరం దాచుకొని దాచుకొని రోజు కొక పదను సార్లయినా చదువుకొంటూ ఉంటాను.

మీ ఆయనకి నీ మాటంటే గౌరవం అని వ్రాశావు. సంతోషం. నీవు గీసిన గీటు దాటడనీ, ఏ సినిమాకు రమ్మంటే దానికి నోరెత్తకుండా వస్తాడనీ, ఏ చొక్కా తొడుక్కోమంటే అది

# ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

# దీపావళి కథల పోటీ

## 1,200 రూపాయలు బహుమతులు

ప్రతి ఏడాదివలెనే శుభకృతు సంవత్సరంలో కూడా దీపావళి సందర్భంలో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథల పోటీ నిర్వహిస్తున్నదని ప్రకటించడానికి ఆనందిస్తున్నాము.

1961 దీపావళి కథల పోటీకి రు 1,000 ల బహుమతులు ఇచ్చాము. రచయితలు అందజేస్తున్న సహాయ సహకారాలకు కృతజ్ఞతతో, రచయితలకు ఇతోధికమైన ప్రోత్సాహమివ్వడానికి 1962 దీపావళి కథల పోటీకి రు 1,200 ల బహుమతులు ఇవ్వాలని సంకల్పించాము.

తెలుగు రచయితలు ఈ అవకాశం వినియోగించుకొని, పాఠకులకు ఉత్తమమైన కథలు సమర్పించాలనే మా పూనిక విజయవంతంగా నెరవేరడానికి తోడ్పడాలని అర్థిస్తున్నాము.

**మొదటి బహుమతి రు500లు: రెండవ బహుమతి రు300లు**

**మూడవ బహుమతి రు 200 లు**

**రెండు కన్సొలేషన్ బహుమతులు: చెరొక రు 100 లు**

దీపావళి కథల పోటీలో పాల్గొనేవారు పాటించవలసిన నిబంధనలు:

1. రచన అరతావు సైజులో 10–12 పేజీలకు మించరాదు.
2. సిరాతో కాగితానికి ఒక ప్రక్కనే వ్రాయాలి.
3. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
4. సాంఘిక, చారిత్రిక ఇతివృత్తం ఏదైనా ఎన్నుకోవచ్చు.
5. అనువాదాలు అంగీకరించబడవు. స్వీయరచనలు మాత్రమే పంపాలి.
6. బహుమతి పొందని కథలలో ప్రచుర ణార్హమైనవి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
7. బహుమతి పొందని రచనలలో ప్రచుర ణార్హం కాని వాటిని రచయితలకు త్రిప్పిపంపగలము.
8. పోటీకి రచన పంపేటప్పుడు కవరు మీద 'దీపావళి కథల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.

బహుమతి పొందిన కథలను ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురించగలము

దీపావళి కథల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేది | **1962 సెప్టెంబరు 25**

ఎడిటర్

## 'నాన్నా, రా!'

మాట్లాడకుండా వేసుకొంటాడని వ్రాశావు. నీ ధోరణి చూస్తూ ఉంటే నాకు భయంగా ఉంది, తల్లీ! సర్కసులో ఏదో పెద్ద పులిని బయటకు తెచ్చి దాన్ని కర్రతో ఆడిస్తూ ఉన్నట్లుగా ఉన్నాయి నీ మాటలు.

బుద్ధిగా చదువుకొని కాలేజీ చదువు విజయవంతంగా ముగించావు. నీ తెలివి తేటల్ని గురించి ఎంతో గొప్పగా చెబుతూ ఉంటారు, మీ కాలేజీ ప్రిన్సిపాలూ, లెక్చరర్లూను. వాళ్లు అలా అంటూ ఉంటే నాకు ఇంకో లోకంలోకి ఎగిరిపోతూ ఉన్నట్లుంటుంది. ఇరవయ్యేళ్లపాటు నేను పడిన శ్రమకి ప్రతిఫలం నీవే తల్లీ!

ఇంతకీ నే చెప్పొచ్చే దేమంటే, మొదటినుండీ మగవాళ్లంటే నీ కదో రకమైన తేలిక అభిప్రాయం ఉంది. కాలేజీ కుర్రాళ్ల వెకిలి చేష్టలు చూసి ఇలాంటి అభిప్రాయాన్ని ఏర్పరచుకొని ఉంటావు.

కాని ఈ మగవాడు విచిత్రమైన వస్తువు తల్లీ! పర్వతమంత మనిషి ఒక్కోసారి స్త్రీ ముందు పెంపుడు జంతువులా అయిపోతాడు. ఒక్కోసారి ఎందుకూ కొరగాని మనిషి కూడా ఆడదాన్ని కుక్కకన్నా హీనంగా చూసి నరక యాతన పెడతాడు. సంఘము, దేవుడు కూడా ఎందుకో ఈ విషయంలో పక్షపాతంగానే ఉన్నారా అనిపిస్తుంది.

ఈ సందర్భంలో ఓ రహస్యం చెబుతాను నీకు. సంస్కర్తలం, సంస్కర్తలం అంటూ తిరిగే ఇల్లాళ్లంతా, కేవలం వాళ్ల గొప్పతనంతో అలా తయారవలేదు. ఆర్థికంగా భర్తమీద ఓ అధికారం ఏర్పడటంవల్లనో, లేకపోతే భర్త మంచితనంవల్లనో అలా ముందుకు రాగలుగుతున్నారు. కుళ్లుబోతు మొగుడు దొరికితే ఆణిముత్యంలాంటి ఆడదయినా అలా అణగారిపోవలసిందే. మన సమాజమే అంత.

ఇరవయ్యేళ్లబట్టీ తల్లిలేని నిన్ను, నా భార్యకీ, కుమార్తెకీ ప్రతిరూపానివయిన నిన్ను పెంచి పెద్దచేశాను. మీ అమ్మమ్మ మీ అమ్మని కన్న నాలుగో ఏటే చనిపోయిందని తెలుసు నీకు. మీ అమ్మకూడా అలాగే నీ రెండోయేటనే వెళ్లిపోయింది. మీ నాన్న బ్రతికే ఉన్నా మవ్వెప్పుడూ అతన్ని చూడలేదు. అతను కూడా తనకో కూతురుందన్న విషయం ఏనాడో మరిచిపోయి ఉంటాడు. ఈ విషయాలన్నీ తెలిస్తే బాధ పడతావని ఇంతదాకా నీకు చెప్పలేదు. ఇప్పుడు చెప్పవలసిన సమయం వచ్చినట్లు అనిపిస్తోంది. విను.

నాకు పెళ్లయిన నాలుగేళ్లకి మీ అమ్మ— సీతమ్మ— పుట్టింది. నా తత్వమంతా అదో రకంగా ఉండేది ఆ కుర్రతనంలో. దేన్నీ ప్రేమించే వాడిని కాదు. పెళ్లి కూడా మా అమ్మ పట్టు

దలవల్లనే జరిగింది నాకు. ఎందుకో ఈ మనుషు లందరికీ అతీతుణ్ణనీ, నా ప్రపంచం ఇదికాదనీ అనిపించేది నాకు. చుట్టూ ఉన్న మనుషుల్ని చూసి ఊరికే విసుక్కునేవాడిని. అలాంటి సమయంలో సీతమ్మ జన్మించి నా జీవితాన్నే మార్చేసింది.

ఎంత హుషారుగా ఉండేది, సీత! ఆరునెలల పిల్లప్పుడు అర్ధరాత్రులు మేల్కొని, నా గుండెల మీద కూర్చుని ఆడుకొంటూ ఉండేది. నేను మేలుకొని గదిమితే, నా కళ్లల్లోకి చూసి కిలకిలా నవ్వేది. దానితో నా కోపమంతా హరించుకు పోయి, లాలనగా గుండెలకి హత్తుకొనేవాణ్ణి, పిచ్చి తల్లిని.

అప్పుడు ఏడాది నిండిఉంటుందనుకొంటాను సీతకి. వాళ్లమ్మని పుట్టింటికి పంపుతున్నాను, రెండునెలలపాటు ఉండిరామ్మని. స్టేషనుకువెళ్లాను, వాళ్లని దిగబెట్టడానికి. పెట్టెలో ఎక్కించి బయటకొచ్చి కిటికీ దగ్గర నిలబడి ఉన్నాను, నేను. చేతులు రెండూ చాచి బయటి కొస్తానని గోల చేస్తూ ఉంది సీత. కిటికీలోంచి అందు కొన్నాను. ఇంకా ఏడుస్తూనే ఉంది. ఎందుకో అర్థంకావడం లేదు నాకు. ఏమిటూ అని జాగ్ర త్తగా కనిపెట్టి చూస్తే, రైలుపెట్టె వాకిలి కేసి చూపించి ఏడుస్తూ ఉంది సీత. లోపలికి ఎక్కించి వాళ్ల అమ్మకి ఇవ్వబోతే ఇంకా ఏడవ సాగింది. నాకేమీ అర్థంకాక లోపలికి అడుగు పెట్టాను. అప్పుడు లోపల బల్ల చూపించి అక్కడ కూచోమంటున్నది నన్ను. నాకు అప్ప టికి అర్థమయింది, నన్ను కూడా ఊరికి రమ్మంటున్నదని. ప్రేమతో కళ్లంట నీళ్ళు తిరిగాయి నాకు.

మీ అమ్మమ్మని ఏనాడూ ప్రేమించలేదు నేను. కాని, నెమ్మది నెమ్మదిగా నా జీవితంలోకి జొరబడి తిరుగులేని స్థానాన్ని ఆక్రమించుకొని నామీద ఓ రకమైన అధికారాన్ని కూడా సంపా దించుకొంది. నేను విసుగ్గా ఉన్నప్పుడు ఎంతో వినయంగా ఉండేది. నేను నెమ్మదిగా ఉన్న ప్పుడు ఎంతో దర్పంగా వ్యవహరించేది. పోను పోను జీవిత మొక సరళరేఖలా తయారయి కష్టమూ, సుఖమూ రెండిటికీ తేడా తెలియ కుండా బ్రతకసాగాను నేను.

అలాంటి సమయంలో, అంటే సీతమ్మకి నాలుగో ఏట, నన్ను వదిలేసి వెళ్లిపోయింది మీ అమ్మమ్మ. వెళ్లిపోయాక ఆవిడ విలువ ఎంతో తెలిసిరాసాగింది, ఇంట్లో ఏమూలచూసినా ఆవిణ్ణి గురించిన గుర్తులే మిగిలాయి.

నాకు బాగా జ్ఞాపకం. ఒకనాడు పొద్దున్నే కాఫీ పట్టుకొచ్చి ఇవ్వబోయింది. రాత్రి ఏదో విషయంమీద మాటా మాటా పెరిగి నోటి కొచ్చినట్లు తిట్టాను. అందువల్ల తెల్లవారిన తర్వాత కూడా మొహం ముడుచుకొనే ఉంది. నాకు తెలుసు తప్పు నాదేనని. అర్ధరాత్రి దాకా పేకాడి ఇల్లు చేరకపోవడం తప్పుకాక ఒప్పెలా అవుతుంది! తప్పు నాదని తెలిసి కూడా అది ఒప్పుకోవడానికి మొహంచాలక, అర్థంలేని కోపం ప్రదర్శించేవాడిని అటువంటి సమయాల్లో. దానికి తగ్గట్టు కాఫీ చేతికిస్తూ 'ఇవ్వాళైనా కాస్త పెందరాళే ఇల్లు చేరతారా?' అంది. నాకు ఆ మాటల్లో ఏదో వెక్కిరింత కనిపించింది. కోపంతో రెచ్చిపోయి గ్లాసు ఫెళ్లున విరగగొట్టి వెనక్కి తిరిగిచూడకుండా బయటికి పోయాను. ఆ ఎగిరిపోయిన కాఫీ నట్టింటి గోడమీద నిలు వుగా మరకలు మరకలుగా అతుక్కుపోయి, ఆవిడ పోయాక నన్ను ప్రతి రోజూ వేధిస్తూ ఉండేవి. ఆశ్చర్యార్థకాల రూపంలో ఉన్న ఆ మరకల ముందు నిలబడి కన్నీరు కార్చేవాడిని.

ఏమిటో, ఒక్కో వస్తువుని చూస్తే, అది ఇక ఎక్కడికీ పోయేదికాదనీ, సూర్యుడూ, చంద్రుడూ ఎలా మారిపోకుండా ఉంటారో, అదీ అలాగే ఉంటుందనీ అనుకొంటుంటాం, కొన్నాళ్లకి దాన్ని గురించి ఆలోచించడమే మానేస్తాం. కాని మన నమ్మకాల్ని 'ఫెళ్లు'న బద్దలుకొట్టి, ఆ వస్తువు మన కళ్లముందరి నుంచి తప్పుకొనేసరికి, దాన్ని తలుచుకొని కుమిలి కుమిలిపోతాం.


మీ అమ్మమ్మ వెళ్లిపోయాక నాకిక ఈ ప్రాంతాల్లో ఉండ బుద్ధివేయలేదు. సీతమ్మని వాళ్ల మేనమామ ఇంట్లో వదిలి నేను మిలిటరీలో చేరిపోయాను. రెండు సంవత్సరాలపాటు నానా దేశాలూ తిరిగాను ప్రపంచ యుద్ధంలో. సెలవు మీద ఇంటికొచ్చేసరికి సీతమ్మ దారుణమైన స్థితిలో ఉంది. నెలనెలా నేను పంపే డబ్బంతా దిగమింగి నా తల్లిని పనిపిల్లకన్నా హీనంగా చూస్తున్నట్లు తెలిసింది వాళ్ళు. ఇక అక్కడ క్షణం కూడా ఆలస్యం చేయకుండా సీతమ్మని తీసుకెళ్లి పూనాలో ఓ కాన్వెంటులో చేర్చాను. నేను వీలైనప్పుడల్లా అక్కడికిపోయి బిడ్డని చూసి వస్తూ ఉండేవాడిని.

పద్నాలుగేళ్లదాకా అలాగే పెరిగింది సీత. ఈలోగా నేను మిలిటరీనుంచి డిస్చార్జి అయి మనవూరు చేరుకుని మందుల షాపు పెట్టాను. సీతమ్మని కూడా ఇంటికి పిలుచుకొచ్చి ఏడాది తర్వాత కాలేజీలో చేర్చాను.

కాన్వెంటులో పెరగడం మూలాన మామూలు ప్రపంచానికి దూరమైపోయింది సీత. ఎప్పుడూ ఏదో పెద్ద పెద్ద ఆలోచనలు చేస్తూ ఎంతో హుందాగా కనిపించేది. పదిహేనేళ్లు కూడా నిండని ఆ పిల్లని చూస్తే, ఏదో జ్ఞానదేవతని చూస్తు న్నట్లు ఉండేది.

నాలుగేళ్లు అలాగే గడిచిపోయాయి. సీత డిగ్రీ పుచ్చుకొంది. ఈలోగా నేను పెళ్లి ప్రయ త్నాలు సాగించాను. మన ఊళ్లోనే ఓ అనర్సు కుర్రాణ్ణి మాట్లాడి ఆ విషయం సీతతో చెప్పేసరికి, 'నేను చేసుకోను నాన్నా' అని నిక్కచ్చిగా చెప్పేసింది, 'ఏమమ్మా?' అంటే ఏమీ మాట్లాడలేదు. ఎంతో నచ్చ జెప్పడానికి ప్రయత్నం చేసి విఫలుడనయ్యాను.

ఆ తర్వాత తెలిసింది, సీత తనతోపాటు



మాతృదేవత
ఫోటో — పి. ఎం. వరప్రసాదరావు (గుంటూరు-2)

చదువుకొన్న ఓ కుర్రాణ్ణి ప్రేమించిందని. పెళ్లి చేసుకొందామని నిర్ణయంచేసుకొన్నారట వాళ్ళు. నాకు చాల బాధ కలిగింది సీత ప్రవర్తన చూసి. కాని ఏమీ అనలేకపోయాను.

ఆ కుర్రాణ్ణి చూసి, అతని గురించిన వివరాలు సేకరించాను. కుర్రవాడు చాల తెలివైనవాడట. కాలేజీ నాటకాల్లో వేషాలు వేస్తూ ఉంటాడట. ఉపన్యాసాలు అనర్గళంగా ఇస్తాడట. కాని అతను మన కులంవాడు కాదు. ఆ పట్టింపులేవీ తనకి లేవని నిక్కచ్చిగా చెప్పాడతను. వర్ణాంతర వివాహాలు చేసుకొని సంఘాన్ని సంస్కరించాలని ఎన్నోమార్లు ఉపన్యాసాలు ఇచ్చాడట. వాళ్లవాళ్లకి మాత్రం ఈ పెళ్లి ఎంతమాత్రం ఇష్టంలేదట. వాళ్ల ఇష్టాయిష్టాలతో తనకేమీ సంబంధంలేదని తెగగొట్టినట్లు చెప్పాడతను.

వాళ్లవాళ్లకి కబురుచేసి నచ్చజెప్పడానికి ప్రయత్నం చేశాను గాని, వెళ్లిన పెద్దమనిషిని, చీదరించుకొని అవమానకరంగా మాట్లాడారట.

పిల్లల మంకుపట్టు చూసి నేను ఎటూ మాట్లాడలేకపోయాను. అయితే ఇంతగా ఇష్టపడి చేసుకొంటున్నారు కదా అని సంతోషం కూడా కలిగింది.

పెళ్లి జరిగిపోయింది. ఊరందరినీ పిలిచి ఎంతో వైభవంగా జరిపాను పెళ్లి. ఊళ్లో పెద్దలంతా, సంఘ సంస్కర్తలం అంటూ నన్నూ అల్లుణ్ణీ అభినందించి పోయారు.

నీలకంఠానికి మంచి ఉద్యోగమే దొరికింది ఫారెస్టు డిపార్టుమెంటులో. నరసీపట్నం అడవుల్లోనట పని. సీతమ్మని విడవలేక పంపించేశాను.

సీతమ్మ వెళ్లిపోయాక నాకు ఇంట్లో ఒక్క క్షణం కూడా ఉండ బుద్ధివేసేదికాదు. మిలిటరీలో నాకు అబ్బిన చెడ్డ అలవాట్లన్నీ తిరిగి విజృంభించాయి. ఈ ప్రపంచంలో నేను సాధించవలసినదంటూ ఒకటి ఉన్నది కనుక బ్రతుకుతున్నాను ఇన్నాళ్లబట్టీ. ఆ కర్తవ్యం కాస్తా పూర్తయింది. ఇక ఎందుకు బ్రతకాలో అర్థం కావడంలేదు నాకు. జీవితం చప్పగా అర్థంలేని ఎడారిలా తయారయింది. ఎప్పుడూ 'మత్తు'లో పడి ఈ మనోవ్యధని మరిచిపోయేవాడిని. అలా పోగా పోగా అదే జీవితం అలవాటయిపోయింది నాకు. సీత సంగతి అంతగా అనుకోవడం మానేశాను. ఉత్తరాలు రాసినా తెరిచి చదవను ఎంతో భయంగా ఉండేది. అలాగే వచ్చినవి వచ్చినట్లు డ్రాయర్లో పడేసేవాణ్ణి. కొన్నాళ్లకి అవి కూడా రావడం మానేశాయి.

ఆ తర్వాత రెండేళ్లకి అతనికి బాపట్ల బదిలీ అయింది. సీతమ్మని నా దగ్గర దిగబెట్టి అతను ఆ ఊరు వెళ్లి ఉద్యోగంలో చేరాడు.

బాపట్ల నీలకంఠం వాళ్ల సొంతవూరు. అతని తల్లి తండ్రులూ, చుట్టపక్కాలూ అక్కడే ఉంటున్నారు. ఆ ఊరు వెళ్లడం నీలకంఠానికి అంతగా ఇష్టంలేదు. కాని ఎంత ప్రయత్నం చేసినా బదిలీ తప్పలేదట.

సీతమ్మ చెప్పింది—నీలకంఠంవాళ్ల తల్లీ, తండ్రీ, మిగతా చుట్టాలూ, నాలుగురోజులకొకమారు దెప్పుతూ ఉత్తరాలు రాస్తూ ఉంటారట. రెండు మూడు ఉత్తరాలు చదివి వినిపించాడట అతను. ఆ తర్వాత చదవకుండానే చింపిపారేసేవాడట హేళనగా నవ్వి. సీతమ్మ అంటే ప్రాణాలు వదులుతాడట నీలకంఠం. సంతోషంతో ఉప్పొంగిపోయాను. అంతకన్నా కావలసిందేముంది నాకు?

ఓ నెలపోయాక నీలకంఠం వచ్చి అమ్మాయిని తీసుకెళ్లిపోయాడు. ఎంతో ఉత్సాహంగా వెళ్లింది సీత.

నాలుగు నెలలు పోయాక సీత దగ్గరినుంచి ఉత్తరం వచ్చింది. నాకు చదివే ఓపికలేక అలా పడేశాను. అలాగే నాలుగు ఉత్తరాలు వరసగా వచ్చాయి. ఉత్తరాలు రాసే అలవాటు మానుకొన్న సీత, మళ్లీ రాయడం సాగించిందంటే, మనిషి ఎంతో ఉత్సాహంగా ఉండి ఉండాలి. ఆ సంతోషం పట్టలేక నాకీ ఉత్తరాలు రాసి ఉంటుంది. నాకు తెలుసు వాటిలో అంతకన్నా మరేమీ ఉండదని.

కాని ఓ రోజు 'ఎక్స్‌ప్రెస్ డెలివరీ' ఉత్తరం వచ్చింది. విప్పి చదివాను—

'నాన్నా, నా జీవితంలో కష్టాల్నీ సుఖాల్నీ అర్థం చేసుకోగలిగిన వాడవు నీవొక్కడివే. నువ్వు కూడా నన్ను మరిచిపోయావా? ఎన్ని ఉత్తరాలు రాసినా జవాబు రాయవేం నాన్నా! నీకూ్కడా పనికిరాకుండా పోయానా నేను?—'


అదిరిపోయాను ఈ ధోరణి చూసి. గబగబా చదవసాగాను ఉత్తరం.

'—ఆయన్ని వాళ్ల చుట్టాలంతా కలిసి మనసు మార్చేస్తున్నారు. వాళ్లింట్లో ఏ పండగ జరిగినా ఆయన ఒక్కణ్ణీ పిలుస్తారు. అక్కడ కూర్చోబెట్టి అంతా దెప్పడం సాగిస్తారట. వాళ్లమ్మ కన్నీళ్లు పెట్టుకొని దీనంగా ఏడుస్తుందట. చుట్టాలంతా "కనిపెంచి, నీమీద ఆశతో, ఉన్న ఆస్తంతా కరగదీసి నిన్నో ఇంటివాణ్ణిచేసి, తరిద్దామని వాళ్లు అనుకొంటే, నువ్వా కులంలేని పిల్లను చేసుకొని, వీళ్ల గుండెల్లో బాకులు గుచ్చుతావా నీలకంఠం?" అంటూ ఎత్తిపొడుస్తారట. ఇప్పటికైనా వాళ్ల మామయ్య కూతుర్ని చేసుకొని బాగుపడమంటున్నారట. నన్ను వదిలేసినా చదువుకొన్నదాన్ని కనక నా బ్రతుకేదో నేను బ్రతకగలనని చెబుతారట. ఇవన్నీ ఆయనగారి చిన్నాన్న కూతురు శారద వచ్చి చెబుతూ ఉంటుంది నాకు. ఆ పిల్ల తప్పితే నన్ను చూసి కనికరించేవాళ్లే లేరు ఇక్కడ.

'ఇదంతా చూస్తుంటే నాకేదో కంగారుగా ఉంది నాన్నా. వీళ్లందరూ కలిసి నాకు సమాధి కడుతున్నారు. ఒక్కసారి ఇక్కడకు రా, నాన్నా!'

గుండె బద్దలైపోయింది నాకు ఉత్తరం చదివేసరికి. గబగబా చదవకుండా పడేసిన వెనకటి ఉత్తరాలన్నీ చింపి చదివాను. ఒక్కో ఉత్తరంలో దాచుకోలేక, దాచుకోలేక, తనలోని బాధని వెళ్ల

పండిత డి. గోపాలాచార్యులవారి
అరుణ
స్త్రీల ఆరోగ్యభాగ్యాలకు
ఆయుర్వేదాశ్రమం ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు 17



చాలాకాలమన్నే కష్టానికి
"సులేఖ"
మరియు
"బ్రీఫ్‌మన్"
ఫౌంటెన్‌పెన్‌లు
PENMEN'S INDUSTRIAL SERVICES
BOMBAY-67.

35సం. పైబడిన
స్త్రీ పురుషులకువర ప్రసాదము
35 సం. పై బడిన స్త్రీ పురుషులు మూత్రాశయపు వ్యాధులతో వీర్యహీనులై దౌర్బల్యముతోనుందురు. పెన్నుపోటు, కీళ్ళనొప్పులు, బాధతోకూడిన మూత్రవిసర్జన, రాత్రి లేక పగలు తరచుగా మూత్రము విడచుట, కాళ్ళ నొప్పులు, నిద్రలేకుండుట, బలహీనత మొదలగు లక్షణములకు మూత్రాశయపు వ్యాధులే కారణముకావచ్చును. చలి, జ్వరము గూడా తరచుగా ఆపాదించవచ్చును. 30 సం. నుంచి యీ మూత్రాశయపు వ్యాధులకు వేలకొలది రోగులు సిస్టెక్స్ (CYSTEX)ను వాడుచున్నారు. నేడే సిస్టెక్స్ (CYSTEX)ను మీ కెమిస్టు వద్ద కొనండి. ఇది శీఘ్రముగా గుణమునిచ్చును. తప్పక తృప్తినివ్వగలదు. పూర్తిగా వ్యత్యత చేకూరనిచో వైద్యుని సంప్రదించండి.

గక్కసాగింది నా తల్లి! నా జీవితమంతా ఎవరి కోసమని అనుకొన్నానో, ఆ తల్లి వ్యవహార వేత్తల కోరల మధ్యపడి నలిగిపోతూ, 'నాన్నా, రా!' అని జాలిగా కేకేసి పిలిచినా, మత్తులోపడి కొట్టుకొంటూ కళ్లు తెరవలేదు నేను. భగవంతుడా, ఎంత పాపాత్ముణ్ణి నేను!

ఊళ్లో నలుగురు పెద్దల్ని పిలుచుకొని రాత్రికి రాత్రే టాక్సీలో ఆ ఊరు చేరుకొన్నాను.

చిక్కి శల్యమై పోయింది నా సీతమ్మ. ముఖంలో మునుపటి కళే లేదు. కళ్లు పీక్కుపోయి మనిషిలోని ఆందోళనని వ్యక్తం చేస్తున్నాయి. ఆ రాత్రి ఏమీ మాట్లాడలేదు. అంతా మెదలకుండా నిద్రపోయాము.

మర్నాడు పొద్దున్న మామూలు పలకరింపులు అయ్యాక నీలకంఠం బయటికి వెళ్లిపోయాడు. నాతోవచ్చిన పెద్దల్ని టాక్సీలో సముద్రం చూసి రమ్మని పంపి, నేను ఒక్కణ్ణే సీతమ్మ దగ్గర ఉండిపోయాను.

'ఏం తల్లీ, ఏం జరిగింది' అన్నాను వంటింటి గడపమీద కూర్చుంటూ.

సీత ఏమీ మాట్లాడలేదు. కత్తిపీటమీద కూర్చుని భయం భయంగా నా కళ్లల్లోకి రెండు క్షణాలు అలాగే చూసి బావురుమంది, నా గుండెలమీద తలవాల్చి. కొయ్యబారిపోయాను నేను.

నీలకంఠం పిచ్చివాడిలా ప్రవర్తిస్తున్నాడుట. అర్ధరాత్రివూట 'అమ్మా, నాన్నా' అని కలవరిస్తాడట. రాత్రికి రాత్రే పోయి వాళ్ల ఇంట్లో పడుకొని రెండు మూడు రోజులదాకా ఇంటికి రాడట ఒక్కోసారి. ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ వెర్రివాడిలా చూస్తాడట సీతకేసి. కాని సీతని మాత్రం పల్లెత్తుమాట అనడట. లోలోపలే కుళ్లి కుళ్లిపోతున్నాడట.

'ఆయన మారిపోతున్నారు నాన్నా' అంది దీనంగా ఏడుస్తూ, మొహం నా గుండెల్లో దాచుకొని.

నీలకంఠంతో ఏం మాట్లాడాలో అర్థం కాలేదు నాకు. అయినా అతను రాగానే పలకరించాను.

'సీత అమాయకురాలు బాబూ. దానికి లౌకిక జ్ఞానం బొత్తిగా లేదు. నిన్నే నమ్ముకొని ఉంది. నా జీవితం కూడా దాని బాగోగులమీదే ఆధారపడి ఉంది' అన్నాను.

నీలకంఠం విసుక్కున్నాడు. 'ఏం, ఇప్పుడేం తక్కువొచ్చింది ఆవిడకి? లేనిపోని కష్టాల్ని ఊహించుకొని ఎందుకు అలా ఇదయిపోతారు? మీరంతా ఎందుకు ఊడిపడిందీ ఇప్పుడు అర్థమవుతోంది. ఏమేం రాసిందేమిటి మీ అమ్మాయి? నేను కూడు పెట్టడం లేదనా, గుడ్డ పెట్టడం లేదనా?'

'కూడూ గుడ్డాకోసం ఇంతదూరం రానక్కర్లేదు బాబూ, నా తల్లి. జీవితమంతా నీతో కలిసి నీ కష్టసుఖాల్ని పంచుకొందామని వచ్చింది. నువ్వు దాన్నేమీ అనకపోయినా, నీలో నీవే బాధపడుతున్నావని తెలిసి కుమిలి కుమిలి పోతోంది. నీకు ఈ ఊరు బాగులేకపోతే నేను మీ ఆఫీసర్లని కలుసుకొని ఇంకెక్కడికయినా బదిలీ చేయిగలను.'

'ఏం, నాకుమాత్రం తలిదండ్రుల్ని చూచుకోవాలని ఉండదా? మీరు మీ అమ్మాయికోసం ఎంత తాపత్రయపడుతున్నారో, నా గురించీ నా వాళ్లు అంతా ఇదవుతున్నారని తెలుసుకోనక్కర్లేదూ? అర్థంలేని మాటలు మాట్లాడకండి. చిన్నతనంనుంచీ నన్ను పెంచి ఇన్నేళ్ళ వ్యక్తిని చేసిన మావాళ్లనందర్నీ కేవలం మీ సీత కోసం దూరం చేసుకొంటాననుకోవడం తెలివితక్కువ.'

ఇక ఏం మాట్లాడాలో తెలియలేదు నాకు. 'ఏమో, బాబూ, నువ్వు మంచీ చెడూ తెలియని వాడివి కావు. సీత జీవితం నీమీదే ఆధారపడి ఉంది. నా ప్రాణంలో ప్రాణంగా పెంచాను దాన్ని, చిన్ననాటినుంచీ. కాని దానిమీద నాకేం హక్కు ఉంది ఈ రోజున? నీటముంచినా పాలముంచినా నీవే!' అని వెర్రిగా ముగించాను.

సాయంత్రం పెద్దమనుషులు నలుగురితోనూ కలిసి నీలకంఠం వాళ్ల నాన్నగారింటికి పోయాము. వాళ్లకి మేము వస్తున్నామని ముందే తెలుసులాగుంది. ఇంట్లో మగవాళ్లు ముందే తప్పుకుపోయారు. మేము పంచలో అరగంటసేపు కూర్చున్నా, ఆడవాళ్లు మా ఉనికినే గమనించనట్టూ, మేమసలు మనుషులమే కానట్టూ అసభ్యంగా మాట్లాడుకోసాగారు, మాకు వినిపించేలాగానే. అక్కడ నాకు మర్యాదనేది ఎలాగూ జరగదని నాకు తెలుసు. కాని ఆ పెద్దమనుషులు నామూలంగా అవమానింపబడటం ఎంతో బాధ కలిగించింది నాకు.

ఇంకో అరగంట అలాగే చూసి బయటికి వచ్చేశాము. వాకిలి దాటుతుంటే ఇల్లు దద్దరిల్లిపోయేటట్టు నవ్వులు వినిపించాయి.

మనుషుల్లో ఇంత క్రౌర్యం ఎలా ఉంటుందో అర్థంకాదు పవజమ్మా! ఎవరి దృష్టిలోంచి వాళ్లను చూసుకొంటే ప్రతివాడూ తను ఒప్పే చేస్తున్నాననుకొంటాడేమో!

ఇక ఆ ఊళ్లో ఉండి చేయవలసిందేమిటో అర్థంకాలేదు. ఇంకో విషయం తెలిసింది, సీతమ్మకి నాలుగో నెలట. నావెంట ఊరికి వచ్చేయమన్నాను. ఆ పరిస్థితిలో నీలకంఠాన్ని వదిలి రాలేనన్నది.

వచ్చేశాను నేను. వచ్చే ముందు నీలకంఠంతో ఆ పెద్ద మనుషులు మాట్లాడతామన్నారు గాని, నేనే వద్దన్నాను పరిస్థితి ఇంకా విషమించవచ్చునని.

ఆ తర్వాత మరి మూడు నెలలదాకా ఉత్తరమే లేదు అక్కడినుంచి. నేనే ఎన్నో ఉత్తరాలు రాశాను గాని జవాబే రాలేదు. నాకు తెలుసు దాని అర్థం ఏమిటో!

ఏడో నెలలో బావట్ల వెళ్లి సీతమ్మని పిలుచుకొచ్చాను ఇక్కడికి. ఎంత గుచ్చి గుచ్చి అడిగినా ఏమీ చెప్పడంలేదు సీత. ఎప్పుడూ ఏదో ఆలో


ఉబ్బసమునకు
సుప్రసిద్ధ బ్రాంకోలో (పౌడరు)
దగ్గు ఆయాసమును అతిశ్వరగా నివారించును.
బ్యాంకాల ప్రైవేటు లిమిటెడ్ కలకత్తా
శ్రీ వెంకటేశ ట్రేడర్సు,
గోపాలరెడ్డి రోడ్డు, విజయవాడ-2.

నారసింహ లేహ్యం
జలగారక్షు, చేరిపది, మేహము, నిర్బలత, నిస్సత్తువ హరించి వీర్యవృద్ధిని, బలమును, రక్తవృద్ధిని కలిగించును.
20 తు డబ్బీ రు. 3-8-0.
రోజాపుష్ప లేహ్యము
అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం హరించి చక్కగా విరేచనమును, జీర్ణశక్తిని కలిగించును. 15 తు. డబ్బీ రు.1-4-0, పోస్టేజి రు.1-1-0.
మా క్యాటలాగు, క్యాలెండరు ఉచితం.
పి. సి. వి. అండ్ కో, ఆయుర్వేద సమాజము, పెరిదేపి, నెల్లూరు జిల్లా.



ఆంధ్రప్రదేశ్ లోని
అన్ని చోట్ల స్టాకిస్టులు కావలయును.

చిస్తూ కిటికీ దగ్గర అలాగే నిలబడి ఉండేది. అలా నిలబడిఉన్నప్పుడు ఆపిచ్చితల్లిని చూస్తుంటే గుండెలు తరుక్కుపోయేవి.

కాన్పు వచ్చింది. ఆడపిల్ల. నీలకంఠానికి టెలిగ్రాం కొట్టాను. వెంటనే గ్రీటింగు పంపాడు. తనుమాత్రం రాలేదు.

బిడ్డని చూసుకొని మురిసిపోయేది సీతమ్మ. నీలకంఠానికి ఎన్నో ఉత్తరాలు రాసింది కాని ఒక్కదానికీ జవాబు రాలేదు. రెండు నెలలు పోయాక, సీతమ్మని అక్కడికి వచ్చేయమంటూ ఒక ఉత్తరం వచ్చింది.

మూడో నెలలో ప్రయాణం చేసి బాపట్ల తీసుకుపోయాను. సీతమ్మావాళ్ళు ఉండే ఇంట్లో ఎవరో కొత్త వాళ్లు ఉన్నారు. నీలకంఠం, వాళ్ల నాన్నదగ్గరికి తరలించేశాడట సంసారం. సీతని

## 'నాన్నా, రా!'

అక్కడికి తీసుకుపోయాను.

నీలకంఠం ఇంట్లోనే ఉన్నాడు. నన్నుచూసి పలకరిస్తున్నట్టు నవ్వాడు. సీతని చూసీ చూడ నట్టు ఊరుకొన్నాడు. ఇంట్లోంచి ఓ అమ్మాయి వచ్చి చంటిబిడ్డని అందుకొంది, సీత దగ్గరి నుంచి. ఆ అమ్మాయే కాబోలు నీలకంఠం చెల్లెలు శారదంటే.

అక్కడ రెండురోజులు ఉన్నాను. ఇంట్లో ఎవ్వరూ నాతోగానీ సీతమ్మతోగానీ మాట్లాడటం లేదు. నీలకంఠంమాత్రం అప్పుడప్పుడు పలక రించేవాడు. బిడ్డని ఎత్తుకొని ముద్దులాడాడు రెండు మూడుసార్లు. బిడ్డకి నీళ్లుపోయను కూడా ఎవ్వరూ తోడురావడం లేదా ఇంట్లో. శారదమాత్రం కాస్త సహాయం చేస్తోంది. ఆ అమ్మాయి నీలకంఠం చిన్నాన్న కూతురట. వాళ్ల ఇల్లు పక్కనే ఉందట.

సీతమ్మని వాళ్ళు చూసే విధానాన్ని గమనిస్తే ఇక ఆ ఇంట్లో ఉండగలిగేలా లేదా తల్లి. వెనక్కి తీసుకుపోదామా అనిపించింది గాని ఆడపిల్ల తండ్రివి, నేను తొందరపడటం మంచిదికాదని ఊరుకొన్నాను. అయినా అడిగాను, 'వెనక్కి వెళ్లిపోదామా తల్లీ?'—అని. 'వద్దు, నాన్నా. ఆయన చాలా మంచివారు. ఇవ్వాళ కాకపోతే రేపయినా తెలుసుకోకపోరు' అంది ముక్తసరిగా. నాకు తెలుసు ఇక ఆమెకి ఏంచెప్పినా లాభంలేదని.

వచ్చేటప్పుడు నీలకంఠంతో చెప్పివచ్చాను: 'వెళ్లిపోతున్నాను బాబూ. బిడ్డని జాగ్రత్తగా చూసుకో. అప్పుడప్పుడూ ఉత్తరాలు రాస్తూ ఉండు.' అతను అలాగేనని తల ఊపాడు.

ఇంట్లో మిగతావాళ్లకి కూడా చెప్పివద్దామని ప్రయత్నం చేశాను గాని నేను దగ్గరికిపోయేసరికి మొహం తిప్పుకు పోసాగారు అందరూ.

ఇంటి కొచ్చేశాను.

మూడు నెలలు అయినా ఉత్తరం రాలేదు మళ్లీ. ప్రతిరోజూ ఉత్తరం వస్తుందేమోనని ఎదురు చూసేవాడిని. నాకు తెలుసు సీతమ్మకి ఉత్తరం రాస్తే నా బిడ్డని ఇంకా ఎక్కువ కష్టాల పాలు చేసినవాణ్ణి అవుతానని. నీలకంఠానికే జాబు రాశాను ఆఖరికి. అంతా కులాసాయేనని జవాబు వచ్చింది.

దేవుడు ఎందుకు సృష్టించా డీ ఆడవాళ్లని! ఎంత తేడా ఉంది మగాడికీ ఆడదానికీ మధ్య మన సమాజంలో!

చదువుకొన్నా చదువుకోకపోయినా, ఆస్తి ఉన్నా లేకపోయినా తన మానాన తను అభి మానంగా కూలి చేసుకొనయినా బ్రతకగలడు మగవాడు. కాని ఈ ఆడపిల్ల ఎంత చదువుకొన్నా, ఎంత సంస్కారం ఉన్నా ఏం లాభం? భర్త దయా దాక్షిణ్యాలమీద ఆధారపడి బ్రతకవలసిందేగా? ఆ బిడ్డని కని పెంచి, ఇన్నాళ్లూ పూలల్లో పెట్టి పూజించుకొన్నా ఓ రోజున ఇంకొకడి చేతుల్లో పెట్టి, ఆమె జీవితంతో ఇకనేమీ సంబంధం లేనట్టు చేతులు దులుపుకోవలసిందేగా తల్లి తండ్రులు! ఆడపిల్లని ఎందుకు ఇచ్చావు భగ వంతుడా అని కుమిలి కుమిలిపోయేవాడిని.

ఒకరోజు బెజవాడ ప్లాటుఫారంమీద శార దమ్మ కనిపించింది. స్కూలు పిల్లలతో కలిసి ఎక్స్కర్షన్ వెళ్ళుతోందట. 'అమ్మాయెలా ఉందమ్మా' అని అడిగాను. ఆ అమ్మాయి ఏమీ మాట్లాడకుండా నన్ను పక్కకితీసుకెళ్లి చెప్పింది. 'ఆ సీతమ్మ వదిన ఏంచూసుకొని ఆ ఇంట్లో ఉంటూందో నాకు అర్థంకాదు మావయ్యగారూ. ఇంకో ఆడదైతే అక్కడ కాపరం చేసేకన్నా ఏ నూతిలోనో దూకి ఉండేది. నీలకంఠం అన్నయ్య మటుకు ప్రేమగానే చూస్తాడు. కాని ఏంలాభం?


డాక్టర్ వృత్తి చేయండి!



ఇంటిలో విరామంగా కూర్చొని ఉండేప్పుడు పోస్టల్ ట్యూషన్‌ద్వారా, హోమియోపతి చదువు కొని, గవర్నమెంటు రిజిష్టర్డు కాలేజి ద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము.

వివరములకు వెంటనే వ్రాయండి:

INDIANHOMOEOPATHICCOLLEGE
(A.W.P.) JULLUNDUR CITY

నాకాస్

నేటినుండి ఉబ్బసపు వ్యాధితో బాధపడనవ సరంలేదు. ఈవ్యాధి నిర్మూలనకుగాను 30 సం.ల పరిశోధనా ఫలితముగా లభ్యపరచుకొనబడి పరమ హంస క్రియలగు మూలికలతో తయారైన ఆయుర్వేదవుషధం. ఎంత మొండివ్యాధికైనను తక్షణమే బాధ నివారింపజేయుటయే గాక కొంత కాలము సేవించిన తిరిగి చూపెట్టదు.

8 ఔ. సీసా రు. 3—75. పోస్టేజి ప్రత్యేకము

ఇండియన్ మెడిసన్‌హౌస్,
విజయవాడ—2.

వెంటనే చందాదారులుగా చేరండి

సంసారసుఖాలకు చక్కని బాటలు, కుటుంబ సంతోషానికి ఉత్తమ పద్ధతులు, కథలు, వ్యాసాలు, శాస్త్రీయ విశేషాలు తెలిపే పత్రిక.

కుటుంబ మిత్ర

(ఆంధ్రప్రదేశ్ కుటుంబ నియంత్రణ సంఘం ప్రచురిస్తున్న త్రైమాస పత్రిక).


విడిప్రతి 40 న.పై. సాలుచందా రు. 2/—

ఆంధ్రప్రదేశ్ అంతటా ఏజెంట్లు కావలెను.

సెప్టెంబర్ సంచిక తయారగుచున్నది

వివరాలకు:

కుటుంబ మిత్ర: బషీర్‌బాగ్ : హైదరాబాదు.



ప్రశాంత ప్రకృతి

ఫోటో—షరీఫ్ కోష్లా (న్యూఢిల్లీ)

తన చాటున ఏంజరుగుతూందో తెలుసుకోలేడో, తెలుసుకొని కూడా కళ్లు మూసుకొంటాడో అర్థంకాదు. వదినని వంటింట్లోకి రానీయరు. బిడ్డను కానీ ఆమెనుకానీ ఎవ్వరూ పలకరించరు. అందరూ తిండి తిన్నాక ఆమెకోమూల ఇంత కూడు పడేస్తారు. ఆ వడ్డించేటప్పుడు కూడా ఎత్తి ఎత్తి వేస్తుంది మా పెద్దమ్మ అంటు ఎక్కడ తగులుతుందో అన్నట్టు. మధ్యాహ్నం పూట వదినని ఒక్కదాన్నీ వదిలి, ఆడవాళ్లంతా ఓ పక్క కూచుని పేగులు తరుక్కుపోయేట్టు సూటిపోటి మాట లంటుంటారు. ఇంట్లో పిల్లికి జలుబు చేసినా అది సీతమ్మ వదిన తప్పేనని చెప్పుతూ ఉంటుంది మా పెద్దమ్మ. వాళ్లకి తెలుసు నీలకంఠం అన్నయ్య వదినని ఎలాగూ ఇంట్లోంచి పంపించేయలేడని.అందువల్ల ఇప్పుడు వాళ్ల ప్రయత్నమంతా వదినని ఆ ఇంట్లో ఉండలేని పరిస్థితి కల్పించి ఆమెను తనకు తానుగా వెళ్లిపోయేటట్టు చేయాలని. నేను ఎన్నోమార్లు చెప్పాను—ఆఁవస్తాను మావయ్యగారూ, బండికి గంటకొట్టారు. పిల్లలంతా పరిగెడుతున్నారు. మీరోమారు ఉత్తరం రాయండి సీతమ్మకి' అంటూ గబగబా వెళ్లిపోయింది.

నాకు కళ్లు తిరిగిపోసాగాయి ఆ మాటలు విన్నాక. గబగబా వెయిటింగ్ రూమ్‌లోకి పరుగెత్తి అక్కడ కుర్చీలో కూలబడి మొహం చేతుల మధ్య దాచుకొని కుళ్లి కుళ్లి ఏడిచాను అరగంట సేపు.

టిక్కెట్టు మార్చుకొని ఉన్నపళంగా బాపట్ల చేరుకొన్నాను. ఇల్లు చేరేసరికి అర్ధరాత్రయింది. పొద్దుటినుంచీ అన్నం, నీళ్లూ లేవు నాకు.

సీతమ్మ వరండాలో మలకమంచం మీద పడుకొని ఉంది. వీధి తలుపు తనే తీసింది. మిగతా వాళ్లంతా ఇంట్లో పడుకున్నారట. 'చలి ఎముకలు కొరికేస్తోంది. ఇంత చలిలో ఎట్లా పడుకొన్నావమ్మా బయట' అన్నాను. 'నాకిక్కడే బాగుంటుంది నాన్నా' అంది. నీలకంఠం పని మీద గుంటూరు వెళ్లాడట. రెండు రోజులదాకా రాడట. ఇంతలో తలుపుతీసి ఎవరో తొంగి చూశారు. ఇంట్లోంచి గుసగుసలు వినిపించాయి. కాస్సేపాగాక నీలకంఠం వాళ్ల నాన్న బయటి కొచ్చి 'ఇంట్లో అంతా నిద్దరోతున్నారు. ఎవర్ని లేపినా లేవడం లేదు. ఇవాల్టికి ఈ చాపమీద పడుకోండి' అని ఓ ఈతాకుల చాప బయట పడేసి తలుపు వేసుకొన్నాడు మళ్లీ.

సీతమ్మ కిటికీ దగ్గరికి పోయి తొరాడసాగింది. ఎవర్నో పిలవడానికి ప్రయత్నం చేస్తోందని అర్థమయింది నాకు.

'దేనికమ్మా?' అన్నాను.

'భోంచేశావా నాన్నా?'

నాకు అర్థమయింది ఆమె బాధ.

'తెనాలి స్టేషన్లో తినే వచ్చాను తల్లీ' అని బొంకాను. ఏమనుకొందో మరి మాట్లాడలేదు. తను చాపమీద పడుకొంటానని, నన్ను మంచం మీదికి వెళ్లమంది. నేను ఒప్పుకోలేదు. ఓ దిండు మాత్రం తీసుకొన్నాను.

'పొద్దుపోయింది, ఇక పడుకోనాన్నా' అంది.

'నేను పడుకొనే రోజులు పోయాయి తల్లీ! ఎందుకు పుట్టావమ్మా నా కడుపున! నిన్ను అన్యాయంచేశాను తల్లీ. మించిపోయింది లేదు. పద పోదాం. ఈ బ్రతుకు బ్రతికేకన్నా ఎక్కడన్నా ఉద్యోగం చేసుకొంటూ నీ మానాన నువ్వు బతుకుదువుగాని, రా! నీకేం తక్కువని తల్లీ, వీళ్ల వాకిటముందు ఇలా పడిగాపులు పడి ఉండడం? పద పోదాం.'

'నా బొందిలో ప్రాణం ఉండగా ఆ పని చేయను, నాన్నా. నాకేం తక్కువని ఇక్కడినుండి వెళ్లిపోవడం? ఆయన ప్రేమగానే చూస్తారు నన్ను. అంతే చాలు నాకు. వీళ్ల సంగతంటావా, ఇప్పుడు కాకపోతే ఇంకో ఏడాదికన్నా మాకు బదిలీ రాకపోదు. కొత్తచోటికి పోయాకైనా నా రోజులు మారకపోవు. అందాకా కళ్లు మూసుకుని ఎలాగైనా సరే ఇక్కడే ఉంటాను. ఈ పరిస్థితుల్లో నేను వెళ్లిపోయానంటే ఆయనకి వెంటిరక్కుండానే పెళ్లి చేసేస్తారు వాళ్లు. వాళ్లకి కావలసింది నేను వెళ్లిపోవడమే! నువ్వు అనవసరంగా బాధపడకు నాన్నా. నీ తప్పేముంది ఇందులో? ఏరికోరి చేసుకొన్నా నాయన్ని. దేవుడు నన్ను అన్యాయం చేయడు' అని ఇక మాట్లాడ లేక తల గోడకేసి తిప్పుకొంది.

నేను మరి మాట్లాడలేదు. కళ్లు మూసుకు పడుకొన్నాను. సీతమ్మ నిద్రపోయింది. నాకు నిద్దరావడం లేదు. లేచి కూర్చున్నాను. బిడ్డని కావలించుకొని మొద్దు నిద్రపోతూ ఉంది నా తల్లి. చిక్కి శల్యమై సగానికి సగమైపోయింది. ఆమె మొహంలో ఎంత అమాయకత్వం కని పిస్తోంది! ఆరు నెలల బిడ్డప్పుడు నా గుండెల మీద కూర్చుని ఎంత గొడవ చేసేది అర్ధరాత్రులు! ఆ రోజున నన్ను క్లైల్లో ఎక్కమని నోరు లేక పోయినా ఎంత తెలివిగా చెప్పింది ఏడాది వయసప్పుడు! చదువుకొనే రోజుల్లో విజ్ఞానమంతా నాతల్లి రూపంలోనే మూర్తీభవించిందా అని పించేది. ఆ సీతమ్మేనా ఈ ఎముకల గూడు! దుఃఖం పెల్లుబికి ఆపుకోలేక ఏడవ సాగాను. ఇక అక్కడ ఉండబుద్ధి వేయలేదు నాకు. నిశ్శబ్దంగా ఆమె నుదుటిమీద ఒక్కసారి ముద్దుపెట్టుకొని వీధి తలుపు తీయకుండానే గోడదూకి బయటి కొచ్చేశాను, తలుపు తీస్తే మళ్లీ నేనే వాళ్లుండరని.

జీవితంలో నాకు ఇంకేం అనుభవించాలో తెలియలేదు. నా ఆశల మేడ విలువునా కూలి పోయింది. నా ముద్దుల తల్లి దగావడి, తన జీవితాన్ని నాశనం చేసుకొని, దానితోపాటు నా సుఖాన్ని కూడా హరించేసింది. ఇహ ఈ మనుషులతోటీ, ఈ ప్రపంచంతోటీ సంబంధం లేదు నాకు. వీళ్లందరికీ దూరంగా ఉండేందుకు ప్రపంచంలో ఎన్ని అవగుణాలైతే ఉన్నాయో, అన్నిటినీ ఆశ్రయించాను నేను. రోజులు పిచ్చిగా గడిచిపోతున్నాయి.

ఉన్నట్టుండి టెలిగ్రాం వచ్చింది, ఒకరోజు బాపట్లనుంచి. పిడుగులాంటి వార్త వచ్చింది—'సీత ప్రమాదంలో ఉంది. తక్షణం రమ్మని. టాక్సీలో ఉన్నపళంగా చేరుకొన్నాను బాపట్ల.

నా కెందుకో దిగులు వేయడంలేదు ఈమారు. బహుశా, ఇలాంటి వార్త ఎప్పుడో ఒకసారి వస్తుందని ఊహించడంవల్లనో, లేక ఎలాంటి దుర్వార్తయినా వినడానికి నన్ను నేను తయారు చేసుకొవడంవల్లనో.

ఇంట్లోకి అడుగుపెడుతుంటే కాళ్లు వణికాయి. నిశ్శబ్దంగా ఉంది ఇల్లంతా. మనుషులు ఉండవలసినికన్నా ఎక్కువగా ఉన్నారు. నాకు కంగారు ఎక్కువయింది వాళ్లందర్నీ చూసి. గబగబా లోపలికి పరుగెత్తాను. సీత ఎక్కడా కనిపించడం లేదు. ఇల్లంతా పిచ్చివాడిలా తిరిగాను. అందరూ నన్ను చూస్తూనే ఉన్నారు.

లాభదాయకమైన లఘుపరిశ్రమ
ప్రారంభించండి

"ఆధునాతన కుటీరపరిశ్రమలు" (తెలుగు) పుస్తకంలో లాభదాయకమైన వివిధ పరిశ్రమలు ఉన్నాయి. ఈ పరిశ్రమలలో ఉన్నవారు చక్కటి లాభాలను ఆర్జిస్తున్నారు. ప్రతి పరిశ్రమనుగూర్చి సంక్షిప్తమైన వివరాలు, ముడిపదార్థాలు లభించేచోట్లు, ముడిపదార్థాల కొనుగోలుకు, వాయిదాల పద్ధతిన యంత్రాల కొనుగోలుకు ప్రభుత్వం యిచ్చే సహాయం—ఇందులో ఉన్నాయి. లఘుపరిశ్రమలు ప్రారంభించ దలచుకున్న వ్యక్తుల సమస్యలకు తగిన పరిష్కారమార్గాలు ఇందులో ఉన్నాయి. పుటలు 878, సుమారు 300 బొమ్మలు, ధర రూ. 13. తపాలా రుసుం రూ. 1—61. ఫోన్ నం: 229835.

COTTAGE INDUSTRY, (AWN-7) P.B. 1262, Jamuna Road Delhi-6.







# 'నాన్నా, రా!'

కాని ఒక్కరూ పలకరు. నీలకంఠం మంచంమీద బోర్లాపడి ఉన్నాడు.

'ఏమయింది నా తల్లికి? ఏమయింది, పలకరేం?' వెర్రికేక పెట్టాను.

ఒకాయన ముందుకొచ్చి నెమ్మదిగా అన్నాడు: "తెల్లవారు ఝామున చనిపోయింది. పన్నెండింటి వరకూ మీ కొఱకు చూసి దహనం చేశాం."

'ఆ చచ్చిపోయిందా! మా అమ్మ పోయిందా! అనుకొన్నంతా చేశావా,సీతమ్మా! నన్ను అన్యాయం చేసి పోయావా తల్లీ!' అని భోరున ఏడుస్తూ కూలబడిపోయాను.

'ప్రమాదం జరిగిందండి. అబ్బాయి వాళ్ల ఆఫీసరుతో కాంపుకుపోతూ జీపుకోసం పెట్రోలు తెచ్చి పెట్టాడు నిన్న జెర్రీకేన్‌లో. తెల్లవారు జామునే లేచి లాంతరు తీసుకెళ్లి దానిపక్కనే పెట్టింది సీతమ్మ. ఏమైందో ఏమో, గప్పున మంటలు లేచాయి ఇల్లంతా. ఇంట్లోవాళ్లు లేచి చూసేసరికి అంతా అయిపోయింది.'

వింటున్నానో లేదో నాకే తెలియదు. చెవులు దిబ్బళ్లు పడిపోయాయి. ప్రపంచమంతా తల క్రిందులయిపోయినట్టుంది. బయటికి పరుగెత్తి వరండాలో కూలబడి ఎక్కిళ్లుపెడుతూ ఏడుస్తున్నాను.

ఎవరో నా జుట్టులో చేయిదూర్చి పలకరిస్తున్నట్టుంది. పక్కకి చూశాను. శారద. మెల్లిగా అంటోంది. 'లెండి, మావయ్యగారూ. జరిగిపోయిందేదో జరిగిపోయింది. నేను ఆనాడే చెప్పాను మీతో! ఎవరికి తెలుసు ఏంజరిగిందో! సీతమ్మ వదినకి పెట్రోలు దగ్గర లాంతరు పెట్టకూడదని తెలియదా! పోనీ కనపడలేదనుకోవడానికి, లాంతరు చేతుల్లోనే ఉందిగా! అసలు—'

'ఛెళ్లున' చెంపమీద కొట్టాడు ఎవరో ఒకాయన శారదని.

'ఫో పాడుముండా. నీ వెధవ మొహం ఇక్కడ చూపించమని ఎ వ డే డి శా డు? మమ్మల్ని సర్వనాశనం చేద్దామనుకొంటున్నావా యేం?'

శారద నిప్పులు కక్కుతూ వెళ్లిపోయింది బయటికి.

నాకు కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. ఏమిటి, ఈ శారద అనేది! పెట్రోలు—లాంతరు!! భగవంతుడా, ఎంత దారుణం! ఇది నిజమేనా! వీళ్లు మనుష్యులేనా!

ఒక్క గంతుపలేచి శారదని కొట్టినవాడి పీక పట్టుకొన్నాను. 'ఆడపిల్లని కొట్టడం కాదురా చెప్పు, ఏం జరిగిందో. పీక మలిమేస్తాను, ఒక్కొక్కణ్ణీ. ఇవ్వాళ ఈ కొంపకి నిప్పు పెట్టి కాని కదలను చెప్పు. ఊ.' గుద్దు తేలేస్తున్నాడు అతను. ఇంతలో నలుగురు మనుష్యులు వచ్చి నామీద పడ్డారు.

వాళ్లకు తెలియదు, నేను మిలిటరీ మనిషినని! అయిదుగుర్నీ కలిసి ఉండచుట్టే వరండా కిందికి

విసిరిపారేశాను. కనిపించిన వాడినల్లా ప్రాణాలు తీసేద్దామనిపిస్తోంది.

నీలకంఠం వాళ్ల నాన్న బయటికొచ్చాడు. 'బావగారూ, ఇవి చేతులుకావు, కాళ్లనుకోండి. ప్రమాదవశాత్తూ ఏదో జరిగిపోయింది. ఇప్పుడు అదంతా త్రవ్వుకొంటే మా ఇంటిపరువే మంట గలిసిపోతుంది. మేంచేసిన తప్పులేమన్నా ఉంటే క్షమించండి. మీకాళ్లు పట్టుకొని ప్రార్థిస్తున్నాను.'

కిరాతకుడు! బావగారట! ఎన్నాళ్లకి వీడికి బావగారి నయ్యాను నేను! పిరికిపందలు! తప్పు లేమన్నా ఉంటే క్షమించాలా? వీడికి తెలియదా తప్పులేమిటో!

నాకు అర్థమయింది వీళ్ల భయం. పోలీసులకి ఈ వార్త అందితే వీళ్లని కట్టకట్టి జైలుకు పంపుతారు. తప్పు చేశారో లేదో ఆ భగవంతుడికే తెలుసు. నామటుకు నాకు మానవుడు ఇంత ఘోరం చేయలేడనే నమ్మకం ఉంది. నేను తలుచుకొంటేమాత్రం వీళ్లని ఒక్కొక్కళ్లనీ ఉరికంబాని కెక్కించగలను. అంత హడావుడిగా దహనం జరపడమనేది ఒక్కటే చాలు వీళ్లని పుటం పెట్టడానికి. ఆ పరిస్థితి వాళ్ల కర్థమయింది. అందుకనే కాళ్లమీదపడి క్షమించమనే వరకూ వచ్చారు. నాకు అసహ్యంవేస్తోంది ఒక్కొక్కళ్ణ్ని చూస్తుంటే.

'క్షమించాలీ! మిమ్మల్నా? నా తల్లిని కండలు కండలుగా చీల్చి చిత్రవధ చేసిన మిమ్మల్నా క్షమించడం! క్షమించడం కాదు, మిమ్మల్నందర్నీ కట్టకట్టి నా తల్లి దగ్గరికే పంపుతాను. అక్కడే కోరుకొందురు గాని ఆ క్షమాపణేదో! ఇదుగో ఇప్పుడే పోతున్నాను పోలీసులకోసం' అంటూ వెనక్కి తిరిగాను.

ఇంటిల్లిపాదీ గొల్లుమన్నారు. ఇంట్లోంచి ఆడవాళ్లతో సహా బయటికొచ్చి భోరున ఏడవ సాగారు. నీలకంఠం వాళ్లనాన్న పరుగెత్తుకొంటూ వచ్చి నా కాళ్లమీద పడ్డాడు అడ్డంగా.

'ఛా' అనిపించింది వీళ్లని చూసి. నా ప్రాణం —సీతమ్మ—వెళ్లిపోయిందెలాగూ వెళ్లిపోయింది. వీళ్లందర్నీ నాశనం చేసినా ఆ తల్లి తిరిగిరాదు. ఒకవేళ వీళ్లు అమాయకులయితే వాళ్ల ఉసురు కొట్టి ఆమెకి ఆత్మశాంతి కూడా ఉండదు. ఇంతకన్నా వెయ్యిరెట్లు ద్రోహం చేసినా వీళ్లందర్నీ క్షమించే గుణం నా తల్లిది!

చుట్టూ చూశాను. బావి దగ్గర మురుగు నీటి కుంటపక్కని ఒంటిమీద గుడ్డన్నా లేకుండా ఆడుకొంటోంది, మా సీతమ్మ బిడ్డ. ముక్కులోంచి చీమిడి కారుతోంది. ఒళ్లంతా బురద బురదగా ఉంది.

నాకు గుండెలు కరిగిపోయాయి. ఒక్క ఉదుటున అక్కడికి పోయి పిల్ల నెత్తుకొని భుజం మీద వేసుకొని ఏడుపు ఆపుకోలేక బావురుమన్నాను. ఆ బిడ్డని ఎత్తుకొంటే చిన్నతనంలో నా సీతమ్మని రైల్వే ప్లాటుఫారంమీద ఎత్తుకొన్నట్టే ఉంది.

నా నిర్ణయం నేను చేసుకొన్నాను.

ఇక ఏమీ మాట్లాడకుండా పిల్లని తీసుకొని బయటికి నడవసాగాను. నీలకంఠం బర్రున పరుగెత్తుకొంటూ వచ్చాడు వరండామీదనుంచి. 'ఆ బిడ్డని అక్కడ వదిలిపోండి. నా సీతకి గుర్తుగా మిగిలింది అదొక్కటే' అంటున్నాడు ఆడపిల్లలా ఏడుస్తూ.

విభ్రాంతంగా చూశాను అతని కళ్లల్లోకి. చేతకాని వెధవ! ఈ దారుణానికి బాధ్యతంటూ నిర్ణయించవలసి వస్తే అది వీడిదే. ఇన్నాళ్లూ కళ్లుమూసుకొని ఇప్పుడు ఆడపిల్లలా ఏడుస్తున్నాడు. ఈ భూమిమీద ఇంత అసమర్థుల్ని ఎందుకు పారేస్తాడో దేవుడు! వీళ్ల జీవితాల్ని వీళ్లు నడుపుకోలేక చుట్టూ ఉన్న మనుషుల్ని రంపపుకోత కోస్తారు ఇలాంటి పనికిరాని దద్దమ్మలు.


'అడ్డంలే నీలకంఠం. నీతో ఎన్నిమార్లో చెప్పాను నేను, నీ జీవితాన్ని నువ్వు సరిదిద్దుకోవాలని. పెళ్లి చేసుకోనేముందు వారించడానికి ప్రయత్నం కూడా చేశాను. ఆ రోజున పెద్ద సంఘ సంస్కర్తలా విధవ ఉపన్యాసాలిచ్చి నా బిడ్డని కట్టుకొన్నావు. కాని నీకు నిశ్చితమైన అభిప్రాయాలు లేవు. కుర్రతనపు మైకంలో పడి సంఘ సంస్కారం అనే రంగుల దుప్పటి కప్పుకొని నీ వాళ్లని ఎదిరించావు. ఆ మైకం పోగానే మీవాళ్లందరూ నిన్ను వెలివేయడం భరించలేక పోయావు. నీ ఆదర్శాలన్నీ నీరుగారి పోయాయి. నీలో నువ్వే కుళ్లిపోసాగావు. నాకు తెలుసు, నువ్వు మా సీతమ్మని ఏ నాడూ పల్లెత్తు మాట అనలేదని. కాని నీ అసమర్థతకి బలయి పోయిందా తల్లి. మీ వాళ్లని అని ఏం లాభం! వాళ్ల నమ్మకాలేవో వాళ్లకు మొదటినుంచీ ఉన్నాయి. వాటినే పట్టుకొని సాధించారు. కాని మీరంతా బాగానే ఉన్నారు. ఓటి పడవను నమ్ముకొని ఎక్కిన నేమూ, నా తల్లీ నట్టేట కలిసి పోయాము. పడవకేం, ఓటిదైనా మళ్లీ తీసి బాగుచేసుకో వచ్చు. కాని మమ్మల్ని మాత్రం సర్వనాశనం చేశావు. ఇంకా నిన్ను నమ్మి యీ పసికందుని కూడా యిక్కడే వదిలిపోవాలా? సిగ్గులేదూ, నీకా మాట అనటానికి? సీతమ్మ వదిలిపోయిన యీ ఒక్క చిహ్నాన్ని కూడా తుడిచేద్దామని కూర్చున్నావా? అడ్డంలే! కోర్టుల కెక్కి నీ బిడ్డని నువ్వు తెచ్చుకో గలవనుకొంటున్నావేమో—నేనే కోర్టు కెక్కితే మీ యింటిల్లిపాదినీ నాశనం చేయగలను. ఆ సంగతి గుర్తుంచుకో.'

నీలకంఠాన్ని విదిలించి అవతలికి నెట్టేసి ముందుకొచ్చి వాళ్ల నాన్నతో అన్నాను: 'మీరు విజయం సాధించినందుకు అభినందిస్తున్నాను, బావగారూ! మీ తెలివితేటల ముందు మోకరిస్తున్నాను. కాని ఈసారన్నా మీవాడు ఇంకో పిల్ల గొంతు కోయకుండా ఉండేట్టు చూడండి. ఎక్కడైనా—ముక్కూ మొహం లేనిదయినా పరవా లేదు—మీ కులం పిల్లనే చూసి వెంటనే పెళ్లి చేయండి! నే వెళ్లుతున్నాను. మా సీతమ్మ నగలూ, అవీ, ఆ శారదమ్మకిచ్చి ముట్టినట్టు ఒక రసీదు తీసుకొని, నాలుగు రోజుల్లో నాకు పంపించండి. ఆ పిల్లమీద మళ్లీ ఏదన్నా దౌర్జన్యం జరిగిందంటే, మీకు తెలుసు ఏం జరిగేదీ! ఇంత లౌకికం తెలిసిన మీకు వేరే చెప్పనక్కర్లేదు.'

రాత్రికి రాత్రే మనవూరు చేరుకొన్నాను బిడ్డని తీసుకొని. మళ్లీ నా జీవితానికి ఒక లక్ష్యం అంటూ ఏర్పడింది. సాధించాను. ఇరవయ్యేళ్లపాటు శ్రమపడి, ఆపసికందును నిన్నుగా తయారు చేశాను, తల్లీ!

మీ అమ్మ ఒట్టి అమాయకురాలు. పుస్తకాల జ్ఞానం తప్పితే లౌకికం తెలియకుండా పెరిగింది. కాని నువ్వు అలా కాదు. మనుషుల్ని అర్థం చేసుకొని ప్రవర్తించడం నేర్చుకొన్నావు. అందుకు నాకు సంతోషం ననబమ్మ తల్లీ! పైగా మీ ఆయన మన కులంవాడు కాకపోయినా నీలకంఠం లాంటి పిరికివాడు మాత్రం కాడనే నమ్మకం ఉంది నాకు. అన్ని విధాలా పరీక్షించే ఈ నిర్ణయానికివచ్చాను నేను.

నీ భర్త నువ్వు చెప్పినట్టు వింటున్నందుకు సంతోషమే. కాని అతనిమీద పెత్తనం చెలాయించడం సాగించితే ఏ రోజుకైనా వినుగెత్తిపోతాడు. ప్రేమతో వీడిపోని ఒక బంధాన్ని సృజించు. మీ అమ్మమ్మ సంగతి చెప్పానుగా—ఎలా సాధించిందో.



నడిరేయి

చిత్రం — శ్రీ. శ్రీపతి (పాలకోడేరు)

మగ వాడిది స్థిరమైన మనస్తత్వం కాదుతల్లీ. పరిస్థితుల ప్రభావం ఎంతోఉంది అతనిమీద. ఆ పరిస్థితుల్ని అదుపులో ఉంచడం నేర్చుకొంటే, స్త్రీకి యిక అపజయమంటూ లేదు.

ఇక నేను ఉంటానమ్మా. నా కర్తవ్యం తీరిపోయింది. నా బిడ్డ ఆనాడు కష్టాల్లోవుండి, 'నాన్నా, రా!' అని పిలిస్తే, సమయానికి వెళ్లి ఆదుకోలేకపోయాను. ఆదుకొందామని వెళ్లిన రోజున నా సహాయాన్ని తిరస్కరించి తనదారిని తను పోయింది సీతమ్మ! ఎక్కడఉందో ఇప్పుడా తల్లి! మళ్లీ, 'నాన్నా, రా!' అని ఏ రోజున పిలుస్తుందా, వెళదామా—అని ఎదురుచూస్తూ కూచున్నాను.

ఆశీర్వాదాలతో,
నీ తాతయ్య." ★